జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు — సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. N. NL. 19
స్థాపితం: 1930
సంపుటి 57 సంచిక 22
30-5-1986
శుక్రవారం
12 పేజీలు: రూపాయి

భక్తుల ప్రాణాలతో ఆటలాడింది...

అగ్నిదేవుడు కాదు-ఆలయాధికారులే!

23 వ తేదీ ఉదయం పెంచలకోనలో జరిగిన అగ్నిప్రమాదం మహాదీపోత్సవ [illegible] లక్ష్మీనరసింహ స్వామి.

> గుండెలు కుమిలే ఘోరకలి
> పెంచలుకోన అగ్ని ప్రమాదం!

వైనది: కోరినకోరికలు తీర్చే కొండంత దేవుడని నమ్మి, కొండకెక్కి కొనవరపోతే, అగ్గిపుట్టించి, భక్తుల ప్రాణాలతో ఆట

నెల్లూరుజిల్లాకు అగ్నిప్రమాదాలు క్రొత్తకావు; వేలాది జనం జరిగే ఇంత దారుణమైన, భీభత్సమైన ప్రమాదం సంఘటనలు జరగకపోలేదు. అయితే ఇంత దారుణమైన, భీభత్సమైన ప్రమాదం జిల్లాలో ఎప్పుడూ జరగలేదు; నెల్లూరు జిల్లా చరిత్రలో ఇదొక నల్లదినం.

ఈ ప్రమాదంలో మృతులసంఖ్య ఈరోజు (30 తేదీ) వరకు ఐదు; మరొక ఇరవైమంది పరిస్థితి ప్రమాదకరంగా వుంది. అయితే గాయపడినవారు వందల్లో వున్నారు. కొందరికైతే కాలి బొటనవ్రేలు నుంచి తలవెంట్రుకలవరకు కాలి, మాడి పోయినట్లు కన్పిస్తున్నారు; కొందరికి చేతులు, కాళ్ళు కమిలిపోయాయి; ఎక్కువ



పెద్దాసుపత్రిలో రోగులను పరామర్శిస్తున్న ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఆనం వివేకానందరెడ్డి



ఆస్పత్రిలో ఇటువంటి దృశ్యాలు పదులు, వందలు!

మందికి వీపుభాగం పగిలిపోయింది. క్షతగాత్రులలో అధికసంఖ్యాకులు స్త్రీలు, పిల్లలు. ఆ రేకెళ్ళ పసిబిడ్డలుకూడా ఒళ్ళంతా కాల్చుకొని ఆస్పత్రిపాలైనారు. ఈ వంతలో, డాక్టర్లు ఎంత వైద్యంచేసినా, వారనుభవిస్తున్న యాతన చూస్తుంటే, గుండె ద్రవించిపోతుంది.

అంతకూ ఈ ప్రమాదం ఎట్లా జరిగింది? ఎందుకు జరిగింది? దీన్ని నివారించడంలో అధికారులు ఎందుకు విఫలమైనారు? ఇన్నివందలమంది ప్రాణాలకు ముప్పువాటిల్లేటంతగా ప్రమాదం ఉగ్రరూపం ధరిస్తుంటే, దాన్ని ఆపడానికి ఎవరైనా ప్రయత్నించలేదా? చేస్తే ఆ ప్రయత్నాలేమిటి? ప్రమాదం జరిగాక అయినా, బాధితులను రక్షించడానికి ఏదైనా ప్రయత్నాలు చేశారా?

దురదృష్టమేమిటంటే, ఇటువంటి ప్రశ్నలు ఎన్ని వేసుకుంటూపోయినా, అన్నింటికీ సమాధానం దేవస్థాన అధికారుల నిర్లక్ష్యం, నిర్బాధ్యతలుగానే కన్పిస్తున్నాయి.

ఎవరో అజ్ఞాతభక్తులు ధ్వజస్తంభం ఎదురుగా కర్పూరహారతి పట్టడంతో [illegible] మంటలు లేచాయి. అసలు పెంచలకోన పద్ధతిప్రకారం, గర్భగుడిలో తప్ప, బయట ఎక్కడా కర్పూరం వెలిగించరాదట. కానీ ఆరాత్రంతా ఎంతో మందిభక్తులు కర్పూరదీపాలు వెలిగిస్తూనే వున్నారని చెప్తున్నారు. వీరిని ఎట్లా ఎందుకు అనుమతించారు?

మంటలు రేగగానే, జనులుగేటు మూసేశారట. ఆ రెండు మూయడంగానూ,

—7 వ పేజీలో

"ఒరే రోడ్డు దిగి పోరా"

> ముఖ్యమంత్రి
> నెల్లూరు రాక-
> పౌరులకు
> పోలీస్
> ఆక్షింతలు!

ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఎక్కడ ఏమి మాట్లాడినా గతముప్పయేండ్లలో ఏమీ జరగలేదని, కేవలం అభివృద్ధి అంతా ఇప్పుడు తన ముఖ్యమంత్రిత్వకాలంలోనే [illegible] అదేమాట; స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి అధికారం [illegible] దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో, ప్రతి విషయంలో తాను నూతనాధ్యాయాన్ని ప్రారంభిస్తున్నానని, తానొక వీరభోగ వసంతరాయలువని రామారావుగారు పదే పదే తనకుతాను చెప్పుకుంటున్నారన్న మాట.

రాష్ట్రంలో అధికార దుర్వినియోగంగాని, ప్రభుత్వ దుర్వినియోగంగాని, పోలీసుజులుం ని తెలుగు దేశంపాలనలో [illegible]

—7 వ పేజీలో

'ప్రమాదం సంగతి నాకెవ్వరూ చెప్పలేదు'!

'నెల్లూరు ప్రెస్‌వాళ్ళు అపార్థంలాగా ఏదో రాస్తున్నారు. నన్ను కార్నర్ చేసి గారు ... ఈవిధంగా రాయడం ఎంత అన్యాయం. "వారికి ఈ విషయాన్ని అడిగాను. వారి ఏ విషయం బహుశా తెలిసినట్లు లేదు. మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి; నిన్న నెల్లూరు పర్యటనలో విలేఖరుల సమావేశం తర్వాత చేసిన సంభాషణ ఇది.

శ్రీనివాసులురెడ్డిగారికి నెల్లూరు పత్రికా విలేఖర్లు ప్రత్యేకించి 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' అంటే ఎక్కువకోపం ఉందని, తాము ఏం రాస్తున్నారో అని అయన కోపం. హైస్కూళ్ళు, హాస్టళ్ళు, తెలుగు గంగ, రాజకీయాలు అయన పేరు ప్రస్తావన వచ్చినప్పుడల్లా పత్రికలు విమర్శిస్తూనే వుంటాయని విలేఖర్లను ఆక్షేపించడం. కృష్ణా జిల్లాలో రేపల్లె ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సాయం చేయలేకపోవడం, తెలుగు గంగ కష్టాలపట్ల సానుభూతి చూపలేకపోవడం... వంటి సంఘటనలను మేము విమర్శించాము; అదికూడా సహించలేక పోతున్నారు మంత్రివర్యులు.

అందుకే, ఇప్పటి సెంటర్ కోర్టు అగ్ని ప్రమాదంలోకూడా చరిత్ర పునరావృత మైంది. దీనాంతం 22 తేది రాత్రి జరిగింది. మంత్రిగారు 23 తేదిన వచ్చారు. ముఖ్యమంత్రితో కలిసి వెళ్ళారు. కార్యక్రమాలన్నీ రద్దుచేసుకుని, హుటాహుటిన ప్రత్యేక విమానంలో ...

> శ్రీనివాసులురెడ్డి
>
> సంజాయిషీ

వెళ్తున్నారు. మీరెందుకు మూసేసిలేదంటా రాశారు అని అడిగారు. విలేఖరుల; అందుకాయన ఇచ్చిన సమాధానం, అయన మాటల్లోనే వినండి.

"పత్రికలలో రాయవని హామీయిస్తే చెప్తా; మీకు నిజం చెప్తున్నా! ప్రమాదం సంగతి నిన్న (24 తేది) దాకా నాకు తెలియదు; పొద్దున్నే 8-30కి విరబోతో తిన్నాను. ఉదయం పత్రికలు చూడగానే, మొదటి పేజీలో వార్త కనిపించింది; అయినా, కారు బయటపెట్టమని సూపరింటెండెంట్‌కి చెప్పాను; అప్పటికి నాగార్జునసాగర్‌లో ఫోంచేసి, కార్యక్రమాలు మొదలుపెట్టాను. ప్రమాదం సంగతి ఎవ్వరూ చెప్పలేదు; కలెక్టరుగారు చాలా బిజీగా వున్నట్టున్నారు; మర్చిపోయారేమో; చీఫ్ సెక్రెటరీ, హోం సెక్రెటరీ మాత్రం మెసేజ్ పంపారట; వాళ్ళు నాకు చెప్పలేదు; ఏమైనా, నాకు కూడా ప్రమాదం సంగతి వెంటనే నాకు చెప్పివుండాల్సింది; మిమ్మల్నినమ్మి ఈ నిజం చెప్తున్నా. దయయుంచి పత్రికలలో రాయవాకండి!"

అది శ్రీనివాసులురెడ్డిగారి సంజాయిషీ. మంత్రిగారి పత్రికావిలేఖరుల సమావేశానికి మమ్మల్ని పిలవలేదు; ఆయన పర్యటనకు కూడా మమ్మల్ని రావద్దన్నారు, సమాచారశాఖ అధికారులు; అందువల్ల 'ఆఫ్ ది రికార్డ్' అనే పరిధి మాకు వర్తించదనే భరోసాతో ఈ వార్త ప్రచురిస్తున్నాం!

—కొరవ 10వ పేజీలో

నెల్లూరు ఎ డి బి అప్పుల వసూళ్ళపై హైకోర్టు స్టే!

ఎండి వరుసగా జరిగిన దీర్ఘకాలంలో కాంతకరించిన విధంగా ... నెల్లూరు వ్యవసాయాభివృద్ధి బ్యాంకు అధికారులు రైతులనుంచి ఎటువంటి అప్పు వసూళ్ళు, వడ్డీలు, అపరాధపు వడ్డీలు వసూలు చేయవద్దని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. ఎ. చౌదరి ఆదేశించారు.

నెల్లూరు జిల్లా వ్యవసాయదారుల సంఘం కార్యదర్శి శ్రీ దువ్వూరు చంద్రశేఖర రెడ్డి అప్పుల వసూలుపై హైకోర్టులో దాఖలుచేసిన పిటీషన్‌పై న్యాయమూర్తి 13 తేది స్టే మంజూరు చేస్తూ ఈ ఆదేశమిచ్చారు. అయితే ఇది కేవలం నెల్లూరు ఎ డి బి కే వర్తిస్తుంది; జిల్లాలోని ఇతర అభివృద్ధి బ్యాంకులకు అను వర్తించదు. పిటీషన్లో ఈ బ్యాంక్‌ను ఒక్కదానినే పేర్కొన్నందువల్ల స్టే ఉత్తర్వులు దానివరకే పరిమితమైనట్టున్నాయి.

కరువుతో గిలగిలలాడుతున్న రైతాంగాన్ని ప్రభుత్వమే కనికరించి ఈ అప్పుల వసూలు వాయిదావేసివుంటే ఎంతో హుందాగావుండేది; కానీ రైతును కోర్టుకీడ్చేదాకా వారికి నిద్రపట్టలేదు. అసలు ప్రభుత్వం తనకు తానుగా రూపొందించుకున్న నియమావళి ప్రకారం కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు, అధికారయుతంగా ఒక ప్రత్యేక ప్రాంతాన్ని కరువు తాకిడికి గురైనదిగా ప్రకటించినప్పుడు, వెంటనే రుణాల వసూళ్ళు వాయిదావేయాలి; స్వల్పకాలిక రుణాలను దీర్ఘకాలికంగా మార్చుచేయాలి; సహాయ కార్యక్రమాలు చేపట్టాలి.

అప్పుకారణంచూస్తే, నెల్లూరుజిల్లాలో 44 మండలాలను కరువుపీడిత ప్రాంతాలుగా ప్రకటిస్తూ, జిల్లాకలెక్టర్ శ్రీ అవస్తి ఫిబ్రవరి జనవరి 27 తేదీ గెజిట్ ప్రకటనచేశారు. అందులోకూడా సహకార సంస్థలు, శిస్తుల వసూళ్ళను నిలిపివేయాలని పేర్కొన్నారు.

అయితే ఒక్క బ్యాంకుకూడా ఈ ఆదేశాలను పాటించినట్టు కన్పడలేదు; కలెక్టరుగారుకూడా మళ్ళీ మనను మార్చుకుని ఏప్రెల్ 29 తేది ఆంక్షల గెజిట్ ప్రకటన విడుదల చేశారు. కేవలం 1985 86 ఆర్థిక సంవత్సరం ఇచ్చిన స్వల్పకాలిక, పంట రుణాలు మాత్రమే నిలిపాలని, పాత అప్పులు, భూమి శిస్తు వసూలు చేయాలని అందులో ఉత్తర్వు

> రైతులకు
>
> గుడ్‌న్యూస్

చేశారు. దీనిలోకూడా- విశేషం నీటి వసతిరావున్న పొలాలకు ఈ వెసులు మినహాయింపుకూడా వర్తించదని పేర్కొన్నారు.

ఈ ఉత్తర్వులను ఆధారంచేసుకునే, అధికార్లు రైతులపై దండయాత్రలు ప్రారంభించారు. దౌర్భాగ్యంగా, కొందరిలో సంస్కారహీనంగాకూడా ప్రవర్తిస్తున్నారు అసలు ప్రభుత్వం తానుగా రూపొందించుకున్న నియమావళిని, తానే ఉల్లంఘించడమేమిటి? రైతు నోరుతెరిస్తే కాదనే కదా ఈ అలుసు? ఇప్పటికైనా కలెక్టరుగారు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, అన్నిరకాల అప్పులు, శిస్తుల వసూళ్లను తక్షణం నిలిపివేయడానికి చర్యలు తీసుకుంటే, రైతులు ఆయనకు కృతజ్ఞతలు చెప్తారు. ★

జమీన్‌రైతు

పాలనా సంస్కరణలు

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు ఎప్పుడూ ఏదో ఒక కొత్త కార్యక్రమం తలపెట్టనిదే తోచదు; వ్యక్తిగత జీవితంలోనూ, పరిపాలనారంగంలోనూ నిత్యం మార్పు కావాలి ఆయనకు. అధికారం చేపట్టిన నాటినుంచి, అక్కడనుంచి గండిపేటకు ఆశ్రమాలు కట్టి, విలాసాలే మార్చేశాడాయన.

ప్రభుత్వపరంగా ఈ మూడేళ్ళకాలంలో ఆయన చేసిన మార్పులు అన్నిన్ని కావు. గ్రామాధికారులవ్యవస్థ, పంచాయతీరాజ్ వ్యవస్థలను తల్లక్రిందులు చేశారు; రెవిన్యూపరిపాలనలో మండలాలను తెచ్చిపెట్టారు; కార్పొరేషన్‌లను ఒకదానిలో ఒకటి విలీనం చేశారు; తర్వాత వాటినే విడగొట్టారు; సాహిత్య అకాడమీలవంటి ప్రజా సంస్థల నెన్నింటినో మార్పులతో, రద్దుతో భ్రష్టుపట్టించారు; తెలుగు చిరంజీవి సుళీవన వంటి పథకాలు అసంఖ్యాకంగా కుడిచేతితో సృష్టించి, ఎడమచేతితో నీరుగార్చించేశారు. మార్పు మన ముఖ్య మంత్రి పేరడా, అలవాటు. ఎవరైనా పరిశోధక విద్యార్థి కృషి చేయాలేగాని, ఒక డాక్టరేట్‌కు సరిపడా సమాచారం సేకరించ వచ్చు, ఈ మార్పుల ప్రహసనాలనుంచి!

చేసిన మార్పులతో తృప్తిపడలేదేమో, ఇప్పుడు ఎన్టీఆర్ కొత్తగా వీటన్నింటికంటే విస్తృతమైన పరిపాలనా సంస్కరణలు తలపెడుతున్నారు. సెక్రెటేరియట్‌లో సెక్రెటరీ నుంచి డిప్యూటీ సెక్రెటరీవరకు వున్న వివిధస్థాయిలలో కొన్నింటిని తగ్గించడం; డైరెక్టర్లందరినీ కలిపి డైరెక్టర్ జనరల్ అనే పోస్టులను సృష్టించడం; మంత్రులను సచివాలయం నుంచి బయటకు పంపేయడం; పరిపాలనలో ఐ. ఎ. ఎస్. అధికారుల ప్రాబల్యం తగ్గించడం; జిల్లాస్థాయిలో కలెక్టరుకు సమస్థాయిగల ప్లానింగ్ అధికారులను నియమించడం.... ఇవీ ఆయన తలపెడుతున్న సంస్కరణలలో కొన్ని.

ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువగా తీసుకొనిపోవడానికి, ప్రస్తుత పాలనావ్యవస్థను కాన్సర్‌లా పట్టిపీడిస్తున్న అవినీతి, అనవసర జాప్యం, అవసరాన్ని మించిన అధికారులు, శాఖల ప్రమేయం వంటి రోగాలనువదిలించడానికి సంస్కరణలు చేపట్టవలసిన అగత్యంవుంది.

అయితే ఎన్. టి. ఆర్. ఇప్పుడు తలపెడుతున్న సంస్కరణలు మార్పుకోసం చేస్తున్న మార్పులేతప్ప, ప్రజల మంచికోసం చేస్తున్నవిగా కన్పడడంలేదు. అదిగాక ఒక సంస్కరణ, అదీ మొత్తం రాష్ట్రానికంతటికీ సంబంధించిన పాలనావ్యవస్థలో చేపడుతున్నపుడు ఎంతో వెనుకముందు ఆలోచనచేయాలి; సంబంధితులందరితో సంప్రదించి వారి అభిప్రాయాలు సేకరించాలి; నిపుణులతో పరిశీలింపచేయాలి; అన్నీ అయినతర్వాత, అప్పుడు మంచిదనితోస్తే అమలు చేయాలి, అంతేతప్ప పరిపాలన అనేది ఒక వ్యక్తికి లేదా ఒకపార్టీకి సంబంధించిన సమస్యకాదు; వారి అభిప్రాయాలే శిరోధార్యాలు కాకూడదు,

ఇప్పటికే రాష్ట్రంలో గ్రామాధికారుల తొలగింపు తర్వాత గ్రామస్థాయిపాలన అస్తవ్యస్తమైపోయివుంది; సచివాలయంలో కూడా అనాలోచిత మార్పులుచేస్తే, పరిపాలన తల, కాళ్లు లేని మొండెంలాగా మిగులుతుంది తెలుగుదేశం రాష్ట్రానికి తన తొందరపాటుతో అంతటిచేటు తెచ్చిపెట్టరనే ఆశిద్దాం.

జమీన్‌రైతు

29.5.1936

వెంకటగిరి రోడ్డు దుష్పరిపాలన

ఈ గ్రామ మైన్ వేటదర్శి ప్రపంచ కీర్తి; అందువల్ల హిందూదేశంలో వుండే రోడ్లలో 100 కి 70 పాళ్ల వెంకటగిరిలోనే విశాలంగా వేస్తివి. నగరి రోడ్లు నేడుక తిన్నట్లు, ప్రజను నేడుక తినడానికి.

• • •

నగరికి వెనుక ముందు రోడ్డు మాత్రం ఎన్నటికన్నతే రిపేరౌతవి. అన్నటికన్నతే చెడిపోతవి; కాంట్రాక్టు దారులయవల్లకొన్ని రోడ్లు మాత్రం పంస్థానం వెరపుంటూడిరి రిపేరిడేను ఆనాదిగా.

• • •

అంత పెద్ద మాపంగం మార్కెట్టుకు పోరఖానిది, దుమ్ము కాంపాండు పోలు గానిరదు; సక్కలంటారు: అవారో గృహ మురికి కూపం; ఆరోగ్యానా లాదున్న రాలాలెపిటిటు.

ఇంకా మా పత్రిక అవంతం ఈ రోడ్డు పాలకుల నీ కార్పొరేషనలోనే వుంటా అసివే వారు గాని మాటాడి

50 ఏళ్ల క్రితం ఈవారం

నిర్మాగృణ్యకు గొంతుకు తగినవారు కారు. ఈ పరిపాలన తర్కలకాలంటి ఊరు ఖరీదేయనంటి మార్గాంతరం కనపడదు. —ఒకపౌరుడు.

నెల్లూరులో వ్యభిచారగృహాలు

తెనాలికి రెండోపట్నం నెల్లూరుగా మారేట్లుందని ప్రజలు తలయుచు తున్నారు. వంతపేటనుమాత్రమెట్టు కుటీ ప్రాప్యము కలకత్తా కుంటారు.

ఈ కళావిధానాన్ని ఉదహరిస్తూ దుష్టదృశ్యాల కారణం వుంటకేమని బాధితులగు పౌరులు కొందరు మద్రాసులో అనుబలలోవుంటె వ్యభిచార గృహ నిర్మూలనశట్టం నెల్లూరులో గూడ ప్రవేశపెట్టిందకునే విషయంలో నెల్లూరు మునిసిపల్ కమీషనరుగారికి 22 తేది ఒక మహజరునామా పెట్టిరి.

నెల్లూరు మునిసిపల్


దననిపిన పెక్కెనెదూస్తే గ్రహగతులటట్టి మ్రొక్కయ్యేరే ప్రథమ రాష్ట్ర (నెల్లూరు మునిసిపల్ చైర్మెనుకరవికి రేలాల లక్ష్మీనరసా రెడ్డిగారికి అవకాశం) ఉన్నట్లుంది. వారి కాడ స్నేహితులు అతింత తగిందేకావి, కొనలు అతింతకగింది కారు. ఈ యువ్వనాధికారం, ఇక వీరి రాజ్య మెప్పే కమీషనరుగారే చేర్చుకుగూడా!

ఇదేమి క్రికెట్ పిచ్చండీ?

క్రికెట్ అంటేనే మోజు అధికం మరి మరిది, ఏ విప్పగా మారకుంది, ఈ వ్యామోహానికి వయసు తారతమ్యంలేదు- ఎలిమెంటరీస్కూలు విద్యార్థి నుంచి పండుముదుసలిదాకా అందరినీ ఆకర్షించి వుంది; ఆఫీసుల్లోనూ అనేకీ లేదు చిక్కావాడూ స్కోరెంత అని అడుగుతున్నారు; అన్నలాధికారులు పాకెట్ రేడియోలు ట్రాయర్‌సొరుగుల్లో పెట్టుకుని వినిపిస్తున్నారు!

క్రికెట్ పిచ్చెక్కి తమ మోజు తమ వరకే పరిమితం చేసుకోరు; సినిమాహాల్లో నూరో ఆఫీసులో నూరో ఇయం కూ రాగానే, కనబడిన వానయ్యను స్కోరెంత అని అడుగుతారు; తెలిసేవరకే, తెలియదంటే వక్షీటూరి వీరస్తగాళ్లు మాచినట్లు చూస్తారు; క్రికెట్ స్కోరు తెలుసుకోలేక పోవడం, నేరదృష్టిలో పెద్దనేరం. టెలివిజన్ వాడకం పెరిగిపోయిన తర్వాత, ప్రపంచంలో ఏమూల క్రికెట్ ఆట జరుగుతున్నా, దేశంలో లక్షలాదిమంది టి.వి. ల తెరలకు కళ్ళప్పగించి రోజుల తరబడి కూర్చుండిపోతున్నారు. తెలుగు జరిగినన్నిరోజులూ, కాలేజీలు సరిగా నడవవు; ఆఫీసులు పనిచేయవు. ప్రజలలో ఆటలపై మోజు వుండాల్సిందే; క్రీడల అభివృద్ధి జెండరలపిందే; అది దేశానికి ఉపయోగం, ప్రతిష్ఠకూడా! అయితే ఒక్కొక ఆటగురించి తెలుసుకోవడానికి అవకాశంచేదని లక్షలమంది పౌరులు రోజులతరబడి తమ సమయాన్ని వృధాచేయడం అన్యాయం. కనీసం ప్రభుత్వమైనా, క్రికెట్ కామెంటరీలు ఆఫీసులు, కాలేజీలు పనిచేయనివేళలలో ప్రసారంచేయడం అవసరం.

విజయవాడ పోలూరు దేవమణి



విజయమహల్ గేటు— ఇంత నిర్లక్ష్యమా

విజయమహల్ గేటు కూర్చుగా, రావాప్పు మార్గ గోజలవేరకు పెద్ద మట్టి దిబ్బ వేసివున్నారు. ఎవ్వరో అరునెలల క్రితం రోడ్డు రిపేరుకోసం ప్రత్యేక మట్టి అది; తర్వాత దాని సంగతే పట్టించుకున్నవారులేరు. ఈ [illegible] పొంతావం, ప్రక్కకు [illegible] మూ వుంది.

జమీన్‌రైతు

అటు అక్కడూరు ఇష్టాంకు అంతర్ క్రీడలుగా తోసంపిన వాహనాలన్ని లేని ఇటే మళ్ళిస్తున్నారు; పాకస్టేషను అండర్ బ్రిడ్జి అధ్వాన్న పరిస్థితుల ట్రాఫిక్ కూడా ఇటే వస్తూంది. ఇంత రద్దీ కల్గిన లెవల్ క్రాసింగ్‌రోడ్డు ఇంత అధ్వాన్నంగా వుంటే, మునిసిపాలిటీ పట్టించుకోకపోవడం ఘోరం. ప్రజల సొమ్ము తినడం తప్ప, ప్రజలనాన్ని, ప్రజల పన్నులన్నా పట్టించుకోని సిద్ధహైపోయినా అధికారులనిపిస్తోంది. ప్రజాభిప్రాయానికి విలువ అంటూ లేని తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్ని పత్రికలు ఎంత ఘాటుగా ప్రజల సమస్యలను ప్రతిబింబించినా ఫలితం వుండడంలేదు.

—ఒక పౌరుడు



మండలంలో బంగారుపంట పండిస్తున్న స్టాండర్డ్ ఆర్గానిక్స్ లిమిటెడ్ కర్మాగార ప్రధాన భవనం

నిత్య పారిశ్రామిక పథికుడు, విజయలక్ష్మికి ప్రియుడు

చంద్ర శేఖర రెడ్డి

[illegible] పరమపద సోపానపటం; వైకుంఠపాళి. [illegible] అయితే, ఆరోహణాక్రమంలో అన్నీ నిచ్చెనలే ఎదురయ్యే అదృష్టశాలురూ కొందరుంటారు. అటువంటి భాగ్యశాలి - శ్రీ సి. చంద్రశేఖరరెడ్డి.

పారిశ్రామికం చంద్రశేఖరరెడ్డి అంటే [illegible]

[illegible] 1964 ప్రాంతంలోనే [illegible] వెళ్ళిపోయారు. [illegible] ఉద్యోగంలో ఎంతో ఉన్నతిపొందారు. అయితే, తన ప్రతిభ [illegible] ఫలం [illegible] కలిగించినట్టుంది. [illegible]

పరిశ్రమల నిర్వహణలో [illegible]

మన పారిశ్రామిక వేత్తలు-2

[illegible] చంద్రశేఖరరెడ్డి [illegible] ఆయనతో పరిచయం. ఆయన పరిశ్రమలతో అనుబంధం [illegible] చంద్రశేఖరరెడ్డి, [illegible] పైకెక్కిపోయారు.

[illegible] ఇంజనీరింగ్‌లో పట్టా [illegible] 1970 లో ఇండియా వచ్చారు. [illegible] కలిగించారట, ఆ ప్రథమ [illegible] పారిశ్రామికపరిశ్రమ స్థాపించాలనే నిర్ణయం.

అంతే [illegible]

[illegible] చంద్రశేఖరరెడ్డి [illegible] 1980 లో హైదరాబాదులో 'స్టాండర్డ్ ఆర్గానిక్స్ లిమిటెడ్' ప్రారంభమైంది. [illegible] 83 లక్షలు; [illegible]

ఎస్. ఒ. ఎల్. [illegible] చంద్రశేఖరరెడ్డి [illegible]

[illegible] 39 లక్షలైతే, 1983 నాటికి 8 కోట్ల 88 లక్షలు పెరిగింది. ఇప్పుడు [illegible] 10 కోట్లను మించిపోయింది. ఎస్. ఒ. ఎల్. [illegible]

— [illegible] పేజీలో

* * నా మాట * *

★ "ఇంటలిజెంట్ డెకాయిట్ పార్టీ"

★ తెలుగుదేశం సభ్యుల హత్యచేస్తే నేరంక్రింద పరిగణిస్తారా? —ఔరా! తప్పు! తప్పు!!

★ ఆంధ్రాబ్యాంకులో ఎంతమోసం?

[illegible] సినిమాలలో [illegible] కథ సుఖాంతం.

నెల్లూరు పోలీసుశాఖలో కూడా [illegible] పార్టీ. [illegible] 'ఇంటలిజెంట్ డెకాయిట్ పార్టీ' [illegible]

[illegible]

— [illegible] 10 వ పేజీలో

డోలేంద్ర

[illegible]

'మంచి' పల్లెటూళ్లు

కట్టమంచి, కారుమంచి, [illegible]

[illegible]

తలమంచి

ఈగ్రామం నెల్లూరు - [illegible] మార్గంలో వుంది. [illegible] (శ. శ. 883-84) [illegible] ఈగ్రామాన్ని [illegible] అని వ్యవహరించివున్నారు. [illegible] 1221-22 సంవత్సరం [illegible]

[illegible] 'అరూరు' అని వ్యవహరింపబడివుంది. [illegible]

ఊరు-పేరు

[illegible]

'తలమంచి'గా [illegible] 'హెడ్‌గుడ్' అని [illegible]

'తలమంచి' మంచి [illegible]

—[illegible] 8వ పేజీలో

పోటాపోటీగా గూడూరు కాలేజి, స్టేడియం నిర్మాణం!

గూడూరు, ఏప్రిల్ 3: గూడూరు మున్సిపల్ కాలేజి, ఎ. ఎ. ఆర్. స్టేడియం నిర్మాణాలు చురుకుగా, పోటాపోటీగా జరుగుతున్నాయి. కాలేజి భవన నిర్మాణ బాధ్యత అంతా కౌన్సిలర్ అయిన శ్రీ నల్లారెడ్డి శ్యామసుందరరెడ్డి తన భుజాలపై వేసుకున్నారు. ఆయన స్వంతం అయిన గూడూరులోనే, మద్రాసుకు సుదర్శరాయి పట్టుకొన్నారు. కొత్త అగారంపై ఉంటిన కంటిక్రింది ఈ పట్టణంలో ఉన్నారు. మొదట అక్కడ నిర్మాణము మొదలు పెట్టినప్పుడు అందరూ హేళన చేశారు; ఈ గుంట పూడేదెనా, కాలేజి పైకి లేచేదేనా అని; నవ్వినవాళ్ళు నోళ్ళు వెళ్ళబెట్టి ఆశ్చర్యంతో చూస్తున్నారు. గుంట ఉత్తర భాగంలో పునాది వేశారు; 28 స్తంభాలు పైకి లేస్తున్నాయి. రెండంతస్తుల భవనం అది, కింది అంతస్తులో తరగతులు, పైన అంతస్తులో స్టాఫ్ రూమ్‌లు నెలకొల్పుతారు ప్రణాళిక ప్రకారం.

అటు ఎ. ఎ. ఆర్. స్టేడియం, మిలిటరీ మైదానంలో ఎ. ఎ. ఆర్. స్టేడియంకూడా అంతే వేగంగా జరుగుతుంది. శ్రీ పై గోపాలరెడ్డి రాత్రి పగలు అక్కడే వుంటున్నారు; శ్రీ గంగ కన్నం దగ్గరు, శ్రీ ఆదిశేషారెడ్డి కూడా నిర్మాణ బాధ్యత స్వీకరించారు. కాలేజితోపాటు స్టేడియంనుకూడా కాలేజి తెరిచేనాటికి పూర్తి చేయాలన్నది వీరిపట్టు దలలు ఆశయం సిద్ధిస్తే!

జిల్లావార్తలు

అల్లూరు లైబ్రరీ తెరువరా?

అల్లూరు గ్రామమందాయని విరళమై అలోపున్న కారణా ఉచిత గ్రంథాలయానికి వెంటనే రెండుపూటలకూడా తలుపులు తీయుదంటేరని, ఉదూరి ఎలా అలికరెడ్డి ఫిర్యాదుచేస్తున్నారు. అది మంచిలైబ్రరీ; విశ్వమైన భవనమూకాదు. తంటిగా పాత కలు, పుస్తకాలుకూడా వున్నాయట. సిబ్బందిలేకనే ఈ ఇబ్బందిఅని తెలుస్తోంది; కందాయనికి గ్రంధాలయ నిర్వహణ కష్టమైతే, జిల్లాగ్రంథాలయసంస్థలో విలీనంచేస్తే పోలేదా!

దేజర్ల చౌకడిపో ఫిర్యాదు

దేజర్లమండలంలో చౌకడిపోల అవినీతి నిలయాలైనాయని శ్రీ పోకంటి శ్రీహరినాయుడు కంప్లైయింట్ చేస్తున్నారు. ఎం. ఆర్. ఒ. అతి మంచి వారట; ఈ మంచితనాన్ని అదునుగా తీసుకొని ఆర్. ఐ. సహకారంతో డీలర్లు ప్రజలను దోచుకుంటున్నారని, అన్ని వస్తువులధరలు పెంచడమేకాదు, కొన్ని వస్తువులు అసలు గ్రామాలకే చేరడం

—కొరవ 12 వ పేజీలో

'సౌందర్యపథగామి రవీంద్ర కవి!'

నెల్లూరు, ఏప్రిల్ 3: భారతీయ తత్త్వశాస్త్రంపట్లగల అంతర్దాలను పూహించి, ఏనాటో ప్రపంచాన్ని సాక్షాత్కరించిన విశ్వమానవుడు, మహనీయుడు రవీంద్రనాథఠాగూర్ అని, సాగార్జున విశ్వవిద్యాలయం ఇంగ్లీషు ప్రొఫెసర్ డాక్టర్ కె. ఎ. ఆర్. రాఘవాచార్యులు అన్నారు. 24 తేది సాయంత్రం జరిగిన రవీంద్రుని 125 జయంతి సభలో 'క్రాంతికారుడు రవీంద్రుడు' అనే అంశంపై ఆయన ప్రసంగించి, అధ్యక్షత శ్రీ పి. వి. రమణారెడ్డి, తన తల్లి వర్ధంతి పురస్కరించి వెంకటసుబ్బమ్మ స్మారకంగా ఇచ్చే సన్మానం స్వీకరించారు.

భారతసాహిత్య, సాంస్కృతిక తత్త్వం సమగ్రంగా సందర్శించాలంటే రవీంద్రుని కళాదృష్టితో పరికించవలసి వుంటుంది. మానవజీవిత గమ్యంలోని పరమానవధులైన మానవత, కాల్పనికత, మార్మికతలను ఆయన తన రచనలలో ప్రస్ఫుటంగా వ్యక్తపరిచారు; ఆయన సత్యాన్వేషి, సౌందర్యపథగామి; విశ్వమానవ కల్యాణప్రదమైన తత్వాన్ని ప్రవచించిన మహనీయుడు' అన్నారు డాక్టర్ రాఘవాచార్యులు.

రవీంద్రుని సంపూర్ణ వైరాగ్య తత్వాన్ని అర్థంచేసుకున్నవారు 'పేపర్ రివెంజ్' లో ప్రతిఫలిస్తుందని, కవి తపోభ్యాసమును అనుభవిస్తూనే నాటి కదృష్టిని అలవరుచుకోవాలని ఆయన ప్రబోధించారని' అన్నారు.

సభలు

ఈ సభకు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతవహించారు. యుగపురుషుడైన రవీంద్రుడికి నామకరణే శక్యం, విమర్శకుడికి కాదని, ఆ మహనీయుని సాహిత్య దేవాలయంలో పూజారిగామాత్రం వుంటానని అన్నారాయన. సభలో శ్రీ పి. వి. రమణారెడ్డికూడా ప్రసంగించారు. వర్ధమాన సమాజం కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి స్వాగత వందనాలు చెప్పారు.

మోదర్ల జయంతి

సరసకవి, సంస్కృతాంధ్ర భాషలకు సొబగుపట్టిన మహాపండితుడు, స్వర్గీయ మోదర్ల రామకృష్ణయ్య జయంతి సభ 26 తేది జరిగింది. శ్రీ మద్దాలి మల్లికార్జునరావు అధ్యక్షతవహించారు. గుంటూరు టి జె పి యస్ కళాశాల హిందీ శాఖాధ్యక్షుడు చెన్నా పేరి పూలాలి, రామకృష్ణయ్య కవితా వైభవంగూర్చి ప్రసంగించి, సన్మానం అందుకున్నారు. రామకృష్ణయ్య కాళిదాస నాటకత్రయాన్ని తెనుగించిన తీరు అద్భుతమన్నారాయన.

డి. వి. రమణయ్య కీర్తిశేషుగారికి సన్మానం అందచేశారు; శ్రీ కొలకలూరు నారాయణరావు రామకృష్ణ కవిపై రచించిన పద్యాలను శ్రీ పు సు గు శేషయ్య ... ఆలపించారు ... [illegible]

—కొరవ 10 పేజీలో

భార్య చేతిలో హతుడైన బషీర్; పాషాణ హృదయ షాహితాబేగం

భర్త శవం ప్రక్కన కూర్చొని బిర్యాని భోంచేసిందట!

భర్త ప్రాణం నిలపడంకోసం మృత్యుదేవతతోనే పోరాటం సలిపిన సావిత్రి మొదలైన కథలు మనకు తెలుసు. భర్త శవం ప్రక్కనే కూర్చొని, ప్రియునితో కలిసి బిరియాని విందు ఆరగించే పతివ్రతా శిరోమణుల గాథలు ఎక్కడా విని వుండం; అందులోనూ, తన చేతుల్తో, తానే హతంచేసిన పీనుగ కావడం, ఆ స్త్రీ మూర్తి పాషాణ హృదయానికి ప్రతీకగా భావించాలేమో!

నెల్లూరు అనితాథియేటర్ ప్రక్కన, 20 తేది రాత్రి జరిగిన దారుణ హత్యోదంతం వివరాలు వింటుంటే, ఇంతటి కఠినాత్మురాలైన స్త్రీలుకూడా వుంటారాఅని ఆశ్చర్యం కలుగుతుంది. చిన్నబజారు బంగారు వ్యాపారి వరాల మహమ్మద్ భాషాను ఆయనభార్య షాహితాబేగం, తనప్రియుడుతోకలసి హత్యచేసినసంగతి పాఠకులకు తెలుసు. హత్యచేయడంలోనే కాదు, ఆతర్వాతకూడా అటువంటి పశ్చాత్తాపం వ్యక్తంచేయలేదట ఆమె

భర్తను చంపిన కసాయి భార్య

కుర్తులు తెగనరకడం వృత్తిగా కొనసాగించే కిరాతకులుకూడా, హత్య చేసిన తర్వాత భయపడతారు; తప్పించుకు తిరుగుతారు; భయంతో వచ్చే పీడకలలనుంచి పారిపోవడానికి పిరికలరాగా ప్రాకు

—కొరవ 10 వ పేజీలో

నెల్లూరు వార్తావిశేషాలు
మా విలేఖరులచే

రామానాయుడు జయంతి

జమీన్‌రైతు స్థాపకులు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామానాయుడు జయంతి సభ 1 తేది సాయంత్రం 6-30 గంటలకు టౌన్‌హాలులో జరుగుతుంది. శ్రీ బి. ఎస్. ఆర్. కృష్ణ జర్నలిజంపై ప్రసంగించి రామానాయుడు అవార్డు స్వీకరిస్తారు; ఆచార్య ఆత్రేయ, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి పాల్గొంటారు. జమీన్‌రైతు పాఠకులు, అభిమానులు అందరికీ ఇదే మా ఆహ్వానం.

మండే ఎండలు

ఎండలు నిజంగానే మండిపోతున్నాయి; 25 తేది నుంచి రోహిణి కార్తె ప్రవేశించింది-రోళ్ళు పగులగొట్టే పోటుంటేమో; 28 తేది రాత్రి మాత్రం వాలుగు చినుకులు రాలాయి. అక్కడక్కడా మంచి జల్లే కురిసింది. వారంరోజులు బ్రహ్మాండమైన గాలి; దానిఫలితమేమో 29, 30 తేదులలో ఉష్ణోగ్రత ఉపశమించింది. ఈ వారంలో ఎండ, గాలిలో తేమ వివరాలివి-

తేది	ఎండ (ఫారెన్‌హీట్)	గాలిలో తేమశాతం
23	108.1	48
24	109.8	52
25	109.2	50
26	109.4	52
27	108.7	55
28	108.7	28
29	96.4	39

ఇంటర్ ఫలితాలు

సీనియర్ ఇంటర్మీడియెట్ పరీక్షలలో మరిరెండు కాలేజిల ఫలితాల వివరాలు వచ్చాయి. బ్రాకెట్లలోనివి ఫస్ట్‌క్లాసులు.

కాలేజి	హాజరైన వారు	ఉత్తీర్ణులు	శాతం
సూళ్ళూరుపేట	174	74 (18)	44.5
కోట	27	16 (3)	59.3

7 వ తరగతిలో 9 స్కూళ్ళకు సున్న

7 వ తరగతి పరీక్షలకు జిల్లాలో 20330 మంది హాజరైతే 13513 పాసైనారు. 66.5 శాతమన్నమాట. 71 స్కూళ్లు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధిస్తే 9 స్కూళ్లు గుండుసున్నా కొట్టాయట.

ఊటీలో ప్రమాదం

మందర కేక్స్ థియేటర్ యజమాని ప్రస్తుతం హైదరాబాదులో సినిమావ్యాపారం చేస్తున్న నంబసన్నుడు శ్రీ జి వి గోపాలకృష్ణారెడ్డి, 27 తేది ఊటీలో జరిగిన కారు ప్రమాదంలో గాయపడ్డారు; ఆయన భార్య డాక్టర్ భారతి, కుమారుడు కుమార్తెను కూడా దెబ్బలు తిన్నాయి. కొత్త హోండా కారుకొని, వేసవి విడిదిపోయి తిరిగి వస్తుండగా; బ్రేకులు ఫెయిల్ అయి, ఘాట్‌రోడ్డులో చెట్టుకు గుద్దుకున్నాయట. అదృష్టం బాగుండబట్టి, పెద్ద ప్రమాదం తప్పింది.

డాక్టర్ భారతి ... ... శ్రీరాము ... మూర్తి

క్యారమ్స్ పోటీలు

సౌత్‌జోన్ క్యారమ్స్ పోటీలు 30తేది ఉదయం మెకిన్సీ క్లబ్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైనాయి; 1 తేది దాకా జరుగుతాయి; మద్రాసు, హైదరాబాదు, కేరళ, బెంగుళూరుల నుంచి జాతీయస్థాయి ఆటగాళ్ళువచ్చారు. అరుదైన పోటీలివి.

నె. జి. క్యారమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, పొట్లపూడి నరసింహారెడ్డి, శ్రీ సుధీర్‌రెడ్డి వీటిని నిర్వహిస్తున్నారు.

డాక్టర్ నాయుడు

పెద్దాస్పత్రి మాజీ సూపరింటెండెంట్, ప్రముఖ సర్జన్ డాక్టర్ వై. యానాది నాయుడు నెల్లూరులోనే ప్రాక్టీసు పెట్టారు. గాంధీనగర్, సాయిబాబా మందిరంవీధిలో జరిగిన క్లినిక్ ప్రారంభమైంది.

బాస్కెట్‌బాల్

అంతర్‌జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు వి. ఆర్. కాలేజి మైదానంలో 27 తేది నుంచి జరుగుతున్నాయి. ఈ రోజు (30 తేది) పైనల్స్. హైదరాబాద్‌తోసహా 18 జట్లువచ్చి పాల్గొంటున్నాయి. అర్ధరాత్రిదాకా ప్రేక్షకులు కోలాహలంగా వచ్చి చూస్తున్నాయి.

కొండిరోజు ఈ పోటీలను కలెక్టర్ ఎన్. శ్రీ ... రెడ్డి ప్రారంభించారు. నె. జి. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆనం వివేకానందరెడ్డి అధ్యక్షత వహించారు.

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	10.2 అ.
సర్వేపల్లి	6.0 అ.
నెల్లూరు చెరువు	11.7 అ.

నెల్లూరు బజారు

9872	పుట్టి	1400-00
9874	,,	1485-00
ఐ. ఆర్. 20		1350-00
2508	,,	1300-00

పెంచలుకోన (మొదటి పేజి తరువాయి)

లోకి రావడమే కాకుండా, గోపురం వరకు కూడా వచ్చింది. ఆ వెనుకటి దారిలో అనేక చెట్లు కాలిపోయాయి. ఎటు చూసినా కాలిపోయిన చెట్లు, ఆకులు కనిపిస్తున్నాయి.

మంటలు కేవలం గోపురం దగ్గరే కాకుండా అగ్ని దేవతకు కోపం వచ్చిందా అన్నట్లు ఆలయం అంతా వ్యాపించాయి. కొండల్లో అగ్ని వ్యాపించటంతో దారి కనిపించలేదు. ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువగా యాత్రికులు ఉన్నారు.

అగ్ని, గరుడ సేవ పూర్తి కాగానే, కళ్యాణ మండపానికి తీసుకువెళ్ళారు. అర్చకులు ఉత్సవం జరిపారు. ఈ సారి మాత్రం రాత్రి ఉత్సవం ముగిసే సరికి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ నిర్లక్ష్యం ఎవరిది? విచారణలో తేలాలి.

మరీ ఘోరమేమిటంటే, మంటలు చెలరేగిన తర్వాత గోపురం నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులు లాఠీచార్జి చేయడం; లోపల నుంచి వచ్చే వారు బంగారు దొంగలించుకుని వస్తున్నారనే అనుమానంతో కొట్టడం. అది మరీ ఘోరమైన విషయం.

• • •

నెల్లూరు పెద్దాసుపత్రిలో మాత్రం డాక్టర్లు చేసిన, చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి. సూపరింటెండెంట్ డాక్టర్ గురుదేవి, ఇతర డాక్టర్లు దీనిని సవాలుగా తీసుకుని, అపూర్వమైన సేవ చేశారు. బాధితులను పరామర్శించారు. నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు.

కలెక్టర్ శ్రీ అన్వర్ బాషా, ఎస్. పి. శ్రీ ఆర్. ఆర్. గిరీశకుమార్ లు సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. రోగులకు అన్ని సౌకర్యాలు కలిగించారు.

• • •

23 వ తేది ప్రమాదం జరిగితే, 24 వ తేది ఆరోగ్య మంత్రి శ్రీ ఎన్. జి. రామారావు వచ్చారు. వార్డులో కి పోయి, రోగులను పరామర్శించారు. ఆయనతో పాటు ఆసుపత్రి వర్గాలు కూడా ఉన్నారు. 10 ఎయిర్ కూలర్లు కొని వార్డులో పెట్టించారు. మద్రాసు, హైదరాబాదుల నుంచి ప్లాస్టిక్ సర్జరీలో నిపుణులైన డాక్టర్లు వచ్చారు.

రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి 25 వ తేది వచ్చారు. ఆయన ఆసుపత్రికి కొత్త వసతులు, దుప్పట్లు కొనే ఏర్పాట్లు చేశారు.

• • •

ఈ దుర్ఘటనలో మృతులు పేర్లు:- రజనీకుమారి (8) కలవకిల్లా గట్టుపల్లి; కె. మాధవమ్మ (8) కలిదేడు; సుబ్బమ్మ (50) కలవకిల్లా ఎల్లంపల్లి; పి. పెంచలయ్య (3) వరుకూరు; బి. భవాని (6) అయ్యగారిపాళెం.

ఈ చివరి బాలిక తల్లిదండ్రులు, అమె ముగ్గురు అన్నలు కూడా ప్రమాదంలో గాయపడ్డారు. వారిలో అమ్మ నాయనల పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. పాపం. ★

పోలీసు (మొదటి పేజి తరువాయి)

అన్ని అవలక్షణాలు కూడా కాంగ్రెస్ పెట్టింది పేరు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం నిరూపిస్తున్నది చూస్తుంటే కాంగ్రెస్ పెంటలో మేలు అనిపిస్తున్నది. కాంగ్రెస్ దెబ్బతినటం చూసిపోవడానికి తెలుగుదేశం ప్రభుత్వము, రామారావుగారు అధికారానికి వచ్చారని ప్రజలనుకొంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఒకవిధంగా కాంగ్రెస్ కు వత్తాసు పాడుతున్నట్లే కనిపిస్తున్నారు.

ఎన్టీ రామారావుగారు అకారణంగా నెల్లూరు మీదుగా పోతున్నారన్నా క్రింది అధికార్లు రోడ్లమీద కార్లు నిల్పి జనాన్ని నిర్బంధిస్తున్నారు. వాహనాల రాకపోకలను నిలుపుచేస్తున్నారు. పోలీసులు పౌరుల స్వేచ్ఛను హరిస్తున్నారు. ఆ దిక్కు ముఖ్యమంత్రి కారు వచ్చి ముఖ్యమైన ప్రేమనుకునేట్లు చేస్తున్నారు; జాగుప్స కలిగిస్తున్నారు. ముఖ్యమంత్రికి తగిన రక్షణ కల్పించవలసిందే; కాని ఆయనకు ప్రజలకు మధ్య ముళ్ళ కంచె నిర్మించకూడదు. రామారావుగారు ముఖ్యమంత్రి అయిన వెనుక నెల్లూరు నగరానికి అతిగా వచ్చారు. ఎన్ని సార్లు వచ్చినా; అటువంటి పరిస్థితి మాత్రం మొన్న 24 తేది; ఆసుపత్రిలో ఉన్న పెంచలకోన అగ్ని బాధితులను పరామర్శించడానికి అలాగే నెల్లూరు వచ్చిపోయారు. ఆ సందర్భంలో జరిగిన హంగామా చూస్తే ఆవేశం కలుగుతున్నది. నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి కుమారుడి పెళ్ళికొచ్చినప్పుడు చేయుంగాకేనేరి. ఈ అధికారవర్గం చేయడం ఆశ్చర్యమేమంది. అధికార వర్గం పాంప్రదాయాల విషయం ఎట్లాన్నా ప్రతిసారి రామారావుగారికను బ్రహ్మాండం చేస్తున్నారు; అధికారు, అందునా పోలీస్ అధికార్లు మరీ పత్తుకాల్చుకుంటున్నారా అనిపిస్తుంది. చూపుడువేలు గురిపెట్టి శత్రువును ప్రతిదీ అడిగించే రామారావు గారు ఈ అప్రజాస్వామ్యపు అధికారాలను, అడంబరాలను ఎట్లా సహిస్తున్నారో, ఎట్లా అనుమతిస్తున్నారో అర్థం కావడం లేదు. ప్రజాస్వామ్యానికి అరోక తెలుగువరవడి అంటారా, అనండి!

ఈ అద్భుతాలేకాదు, ముఖ్యమంత్రి రాకసందర్భంలో ట్రాఫిక్ ను నియంత్రించటంలో పోలీస్ ఆతిగా వ్యవహరిస్తున్నది, ప్రజలపట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నది. మొన్న 24 తేది ముఖ్యమంత్రి పెద్దాస్పత్రిలో ఉన్న పెంచలకోన అగ్నిప్రమాద బాధితులను చూడడానికి వస్తుంటే, ఆటు విఆర్సీ కూడలి, ఇటు మద్రాసు బస్టాండు మధ్య ట్రాఫిక్ నిలిపివేయటం, జనం, కార్లు, రిక్షాలు, సైకిళ్ళను కూడా రోడ్డుమీద అనుమతించలేదు. ఆ ఎర్రటెండలో రవాణా సౌకర్యం లేక పౌరులు ఎట్లా అల్లాడిపోయారో చూడవలసినదే. ఇక పోలీస్ అధికార్లు ప్రజలను మైకుల్లో తిట్టటం కూడా వినిపించింది. ఒక పోలీస్ అధికారి సిటీ ప్రెస్ దగ్గర రోడ్డుమీద పోతున్న సైకిలిస్టును "ఒరే రోడ్డు దిగిపోరా" అని మైకులో గావుకేక పెట్టటం మా విలేఖరి ప్రత్యక్షంగా విన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అంటే, ముఖ్యమంత్రి అనరాదు కొని పోలీస్ అధికార్లు ఎంత అనర్థంగా, అనాగరికంగా వ్యవహరిస్తున్నారో, ఎంత పిచ్చలవిడి అయిపోయి ఉన్నారో ఈ చిన్న సంఘటన చాటుతుంది. మర్యాదగా నాటి పట్ల దర్పకు తన పోలీస్ పెట్టింది పేరు. నోటిపొగరు చేయిదురుసు వారి సహజలక్షణాలు. ఇవి తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రాణం ప్రతిష్ఠ జరిగిందా అనిపిస్తుంది!

ఏమైనా ముఖ్యమంత్రి రాకసందర్భంలో అక్కడ ట్రాఫిక్ ను నిలిపి వేసి పౌరులను పోలీస్ అధికార్లు ప్రజలను దురుసుగా చూడటం సహించరాని విషయం. విశాఖ ముఖ్యమంత్రి దృష్టికి వచ్చినా ఎవరూ పట్టించుకోవటం లేదు. చూడాలి. ★

నా మాట (4 వ పేజి తరువాయి)

అనుకూలంగా తేలింతని, నిర్ధారణ చేసుకున్న తర్వాత, ఒక్క కేసు ద్వారా అన్ని ఉంటా వీరందరికీ ఉద్యోగాలు తిరిగి కూడా ఇచ్చినట్లుంటే విశ్వసనీయ వర్గాలతోగల్లా అవనివృత్తి, నెల్లూరులో పోలీసు అన్నగారికి తీసుకున్న చర్య కొంచెం విధ్యయంగా ఎంది, ప్రశంసలతో ముంచెత్తరు! కాదంటారా?

అదిసరే- ఈ ఐ. డి, పార్టీది పూర్తి కరగానే, పోలీసులు నడుపు, నగుర తన్ని తమ నుంచి రోడ్డు వేసుకుని నడుస్తున్నారన్నట్లు పోలీసు ఒక నోక లోకా అధికారి, ఉన్న పోలీసు సెంటు పెట్టి, పూరానిస్తున్నారటనే. కారణం ఏమిటో? తన విజ్ఞరూపం బయటపెడిందనా? లేక తనను ఫుట్బాల్లో పెట్టి పోటించి అనురధగణం (అనుకగణం కాదండోయ్) పడుముఖు విరిగాయనా? అయినా, ఆ లోగుట్టు మన కెందుకండి!

• • •

ఈ వారం రెండోమాటకూడా పోలీసు లదే! భారతనారీ అన్న పదానికేకాదు, స్త్రీ జాతికే అవమానకరంగా ఉంటు పోలీసు హృదయులాలు పాటిమాలోగంను రక్షించడానికి ఒకనొకప్పుడు తెలుగుదేశం నాయకుడు పదవిని పోట్టు పడుతున్నారట.

అమెరికాయుడు తెలుగుదేశం కార్యకర్తలు: ఎన్నిపాపాలు చేసినా తెలుగుదేశం సర్వతీర్ధ స్వీకరణ అనే పుణ్యస్నానం చేస్తే అన్నీ హరించుకుని పోతాయని కదా, అన్నగారి రాజ్యంలో అముద్రిత శాసనం! అది తెలియని ఆ జ్ఞానం లో పోలీసు అతన్ని అరెస్టు చేయడం కానతక్కారమేకదా? అందువల్లే పాపం ఆ యువకుడు పోలీసులకు ప్రతిఫలం సేవ చేయుంటాడు. మంచివని చేసింటే చూడలేని పాపిష్టిలోకం. పాడుపత్రికలు అదేదో పెద్ద అపరాధమన్నట్టు అడిపోను కోవడం దాకే నీ సత్యకేరు.

అన్నగారికి అదేపనులుంటే ఎంత అధికారమైనా, ఈ యువనాయకుడు అన్నాడే; అన్నగారి ఆస్తమానంను తిరిగింత కూర్చోని, అదేపనులు అరెస్టుపులు వేధింపులు గురవేసుకుంటే ఎట్లా ఉంటారు? అని అన్నగారి 'అది మానాన్ని' అనుమాని చిక్కుల కాదా? కాబట్టే ప్రాయశ్చిత్తం, దాని ఉపయోగ మరిన తప్పే మీరూ చేసుకోండి; కత్తు పోతాయి!

• • •

ఆంధ్రరాష్ట్రంలో ఏం తక్కువ? ఏ విజయవాడ త్రిపుర్లో మోజు కరిపించినట్లు కటకారు, మారుమూల చెరువులో తెలిసిపోయి, తిరిగి కట్టించిన పాత దొమ్మలు; ఆలయ తిరిగి అమరడంలో అరుగు, కురిపోయిందే. అన్నాటిలో ఎంత తక్కువ? విశాఖపైన ఆలయాలు తరతరాలు చెత్త వేసుకున్నాయని గగారు, పోస్టర్ రంగులో తెలిసింది. నెల్లూరు తోట మండపమైన కర్రలు మమునల్లాగా అలంకరించాడు; కట్టిగా, ఇప్పుడు, ఇవాళే మోహిని తెరచి ఉంటుంది. త్యాగం లేకపోతే ఎలాగు? కొత్త మేనేజర్ నెపురవారెడ్డి అని; ఆ యన కొత్తకవనంలో కొత్త, ఆర్డినెంగా ఉన్నారు.

ఆంధ్రరాష్ట్రంలో పాతనవలేకాదు, తక్కువకూడా కాలానుగుణంగా మారిపోవాలి. ఆ ప్రాయం ప్రజలలో వుంది; ఈ పాత తప్పు సేకరించినప్పుడు ఆ కాలానికి, ఆ భావ ప్రతిష్టింపు నమ్మకాలను పదిలించే వ్యవహారం చేస్తారని వాదం ఉంది; నారి త్యాగం, అనుభవాల విషయానికి పట్టి, కల్పన చేస్తుంది. కొత్తతవనం పేళ్ళ రించుకోవడంతోపాటు, త్యాగం ప్రజల ఉపయోగం కోసం కొత్త తక్కువకూడా అభివృద్ధి చేస్తే బాగుంటుంది. ★

ఉత్తరక్రియలు



నా భార్య

వేమిరెడ్డి నారాయణమ్మ

17-5-86 తేది శనివారం స్వర్గస్థురాలైనది.

ఆమె ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాను.

ఉత్తరక్రియలు

4-6-86 తేది బుధవారం విరువూరులో మా స్వగృహమున జరుగును. కావున తెలుపడమైనది.

వేమిరెడ్డి అంకిరెడ్డి

రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసరు

కుమారులు	కోడళ్లు
వేమిరెడ్డి పద్మనాభరెడ్డి B.Sc.	సుజన
,, వెంకటేశ్వరరెడ్డి B.A.B.L.	లక్ష్మి
కుమార్తె	అల్లుడు
చెలా సరోజిని,	C. E. V. ప్రసాదరెడ్డి B.Sc.

వంశీధర్ రెడ్డి, నందకుమార్ రెడ్డి, ప్రసన్నరెడ్డి మనుమలు

వాసుకి, మాధవి మనుమరాండ్రు

మన పారిశ్రామిక వేత్తలు

(4వ పేజీ తరువాయి)

1980 లో ఒక చిన్న యూనిట్‌గా ప్రారంభమైన ఎస్. ఒ. ఎల్ రాయిగేట్స్ ఈ రోజున దేశంలోనే ఒక పెద్ద పైప్ తయారీ సంస్థగా ఉత్పత్తి కేంద్రంగా రూపొందింది; ఆ విధంగా ఈ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థ ఇది.

విశ్వపారిశ్రామిక వేత్తగా చంద్రశేఖరరెడ్డి ఈ ఒక్క విజయంతో సంతృప్తి చెందలేదు. 1983 నుంచే వారు ఎస్. ఒ. ఎల్ ను ఒక గ్రూపు సంస్థగా చేసి పరిశ్రమల విస్తరణ కార్యక్రమం చేపట్టారు. అందులో అత్యంత ప్రధానమైనది - డెక్కన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్. లైసెన్స్, యాంటీబయాటిక్స్, ప్రొటాస్ట్రా, విటమిన్ వంటి కీలకమైన ఔషధాల ఉత్పత్తి చేపట్టారు. దీని తో పాటు దినపత్రికలకోసం, 'డెక్కన్ క్రానికల్స్' అనే సంస్థ ప్రారంభమైంది దీని టర్నోవర్ కూడా అనేకకోట్ల పైమాటే!

అదిగాక, ఓరెల్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, లిని ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, కెమికల్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, డాక్టర్ రెడ్డి లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేర్లతో కొత్త మందుల సంస్థలు (బేసిక్ డ్రగ్స్) ఉత్పత్తి పరిశ్రమలు మొదలు పెట్టారు.

వైద్య పరికరాలను ఫిజిషియన్లకు అందించేందుకు స్టాండర్డ్ మెడికల్ లీజింగ్ లిమిటెడ్ ఏర్పడింది; ధన వ్యాపారం చేసేందుకు స్టాండర్డ్ ఈక్విటీ ఫండ్ లిమిటెడ్ ప్రారంభమైంది; కొంపూరు కోళ్ల దాణా తయారుచేసేందుకు కాంప్ ఫీడ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించారు; 'రిఫ్లెక్ పాలియురిథేన్' అనే వస్తువు ఉత్పత్తికి 'ప్లాంటెన్సో ఫోమ్ లాగ్స్ ప్రైవేట్ లిమిటెడ్' స్థాపించారు; గ్యాస్ సిలిండర్ల తయారీకోసం ఎస్. ఒ. ఎల్. ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నెలకొల్పారు.

అవికాక ఇటీవలే 'మెడివిజన్' అనే సంస్థనుకూడా హైదరాబాదులో స్థాపించారు. ప్రపంచంలో ఎక్కడ, ఏమూల ఏ ఆధునిక వైద్యశాస్త్ర పరికరం తయారైతే, వాటన్నిటినీ సేకరించి, తెచ్చి పెట్టిన రోగనిర్ధారణ కేంద్రమిది. ఇంతటి ఆధునిక డయాగ్నోస్టిక్ సెంటర్ బహుశా భారతదేశంలోనే లేదన్నా ఆశ్చర్యం లేదు.

